

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 313 ఎడిటర్: కె.యువరాజ్ ఆదివారం 23-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## క్రీడలు..డిజిటల్..గవర్నెన్స్

**- వికసిత్ భారత్-2047 కోసం 23 సూత్రాల కార్యక్రమం రెడీ - పకడ్బందీగా వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు**



**న్యూఢిల్లీ, ఆగస్టు 22 (వన్‌నేషన్):** దేశీ డిజిటల్ మాధ్యమాలకు ఊపునిచ్చేలా 23 సూత్రాల కార్యక్రమాన్ని(రోడ్ మ్యాప్) ప్రధాని మోదీ సిద్ధం చేశారు. 2036లో భారత్‌లో జరిగే ఒలింపిక్స్ లక్ష్యంగా రాబోయే పదేళ్ల కాలానికి కార్య ప్రణాళికను ఆమోదించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యసాధనలో యువత, పాఠశాలలు, వ్యవస్థలు.. చివరకు సీనియర్ సిటిజన్లను కూడా భాగం చేస్తూ, దానిని ఓ జన బాహుళ్య కార్యక్రమంగా మార్చాలని ప్రధాని ఆశిస్తున్నారు. 23 సూత్రాల కార్యక్రమంలో ఈ అంశాలను, లక్ష్యాలను పొందుపరిచారు. దీనిపై ఓ జాతీయ న్యూస్ చానల్ కథనం ప్రసారం చేసింది. దానిని అనుసరించి.. అన్ని విభాగాల కార్యదర్శులతో గత నెల ప్రధాని మోదీ సమావేశమయ్యారు. దీనికి కొనసాగింపుగా 23 సూత్రాల కార్యక్రమంపై కార్యదర్శులకు క్యాబినెట్ కార్యదర్శి లేఖ రాశారు.

ఆటలకు అగ్ర తాంబూలం: క్రీడలకు దేశంలో పెరిగిన ఆదరణను ప్రభుత్వం గుర్తించింది. విద్యార్థులను స్కూలు, కాలేజీ స్థాయిలో; యువజనులను పట్టణాలు, గ్రామాల స్థాయిలో సమీకరించి, ఆటలు ఆడించి వారిలోని విశేష ప్రతిభను బయటకు తీసుకురావాలని నిర్ణయించింది. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా దేశ యువతను కదిలించాలని సంకల్పించింది.

డిజిటల్‌కు ఊతం: దేశీ డిజిటల్ విధానాలను ప్రోత్సహించాలని మంత్రిత్వ శాఖలు, విభాగాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. దీనికోసం జోహో, స్నామ్, అరట్టయి తదితర డాక్యుమెంట్ సంబంధిత ప్లాట్‌ఫ్లామ్‌ల ద్వారా మన ఏఐ, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లు తమ డేటా సెక్యూరిటీని మెరుగుపరుచుకోవాలని సూచించింది.

గోడలు లేని పాలన : కార్యదర్శులతో జరిపిన సమావేశంలో ప్రధాని మోదీ, వారికి రాసిన లేఖలో క్యాబినెట్ కార్యదర్శి ఒకే విషయం నొక్కి చెప్పారు. పనిచేస్తున్న విభాగాల ప్రయోజనాలను కాదు.. ప్రజల ప్రయోజనాలను ప్రధానంగా పట్టించుకోవాలంటూ ప్రభుత్వ యంత్రాంగ పరంగా సందేశం అందించారు.

## నేనీ సీటులో ఉండగా.. అవినీతి జరగదు



**- అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ - డేటా సెంటర్స్ రాకముందే విమర్శలు మొదలెట్టారు - 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో సీఎం**

**కె.కోటపాడు, ఆగస్టు 22 (వన్‌నేషన్):** తాను సీఎం సీటులో కూర్చున్నంత కాలం అవినీతి జరగదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. "మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం. ఎక్కడా అవకతవకలు జరగలేదు. డీఎస్సీ అంటే తెలుగుదేశం పార్టీ" అని సీఎం అన్నారు. కొందరు డీఎస్సీ పూర్తి కాకూడదన్న ఉద్దేశంతో 350 పిటిషన్లు వేశారని, నియామక ప్రక్రియ పూర్తయిన ఏడాది తరువాత ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం ఎం.కోడూరులో శనివారం నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పిల్లలు చదువుకోవడమే కాకుండా క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉద్దేశంతో రెండు శాతం ఉన్న స్పోర్ట్స్ కోటాను మూడు శాతానికి పెంచినట్టు వెల్లడించారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలిస్తే ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారని, అది టీడీపీ, ఎన్‌డీఏ పాలసీ అని స్పష్టం చేశారు. కేంద్ర నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేశామని, ఎక్కడా తేడా జరగలేదని (డీవియేషన్స్) చంద్రబాబు తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 పరీక్షల

5లో

## పవర్‌ఫుల్ తెలంగాణ కోసం పకడ్బందీ ప్రణాళికలు

**- విద్యుత్ కొరత లేని తెలంగాణే లక్ష్యం -- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, ఆగస్టు 22 (వన్‌నేషన్):** టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా నిర్వహిస్తున్న పవర్ ఎగ్జిబిషన్--2026ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ మరియు ఆర్థిక శాఖల మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు నేడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆగస్టు 22, 23, 24 తేదీలలో నిర్వహించబడుతున్న ఈ ఎగ్జిబిషన్‌లో విద్యుత్ రంగానికి సంబంధించిన ఆధునిక పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, వినియోగదారుల సేవలు, భద్రతా ప్రమాణాలు మరియు విద్యుత్ సంస్థల విజయాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నవీన్ మిట్టల్, ఐఏఎస్, ట్రాన్స్‌కో సీఎండీ శ్రీ డి. కృష్ణ భాస్కర్, ఐఏఎస్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్, ప్రాజెక్ట్స్ ఐటీ డైరెక్టర్ శ్రీ బి. శివాజీ, ఆపరేషన్స్ డైరెక్టర్ శ్రీ ఎన్. నర్సింహులు, కమర్షియల్ డైరెక్టర్ శ్రీ చక్రపాణి, ఫైనాన్స్ డైరెక్టర్ శ్రీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి గారు టీజీఎస్పీడీసీఎల్ రూపొందించిన మస్కట్‌ను ఆవిష్కరించడంతో పాటు, సంస్థ సాధించిన విజయాలు, వినియోగదారుల సేవలు, సంస్కరణలు

2లో

## దేశంలోనే నంబర్ వన్‌గా రాష్ట్ర విద్యావ్యవస్థ

**- ఈ ఏడాది మరో 3 వేల టీచర్ పోస్టుల భర్తీ: మంత్రి లోకేశ్**



**విజయనగరం ఆగస్టు 22 (వన్‌నేషన్):** రాష్ట్ర విద్యావ్యవస్థను దేశంలోనే నెంబరు-1 గా తీర్చిదిద్దటమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని మంత్రి లోకేశ్ అన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులంతా సహకరించాలని కోరారు. శనివారం మధ్యాహ్నం విజయనగరం దాసన్నపేట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. విద్యావ్యవస్థలో ప్రజాప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు పూర్తయ్యాయని, ఇక పూర్తిగా అభ్యసన ఫలితాలపైనే ఉపాధ్యాయులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఇకపై నెలకోసారి క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని ఉపాధ్యాయుల క్షేత్రస్థాయి సమస్యలు తెలుకుంటానని హామీ ఇచ్చారు. సంస్కరణల కారణంగా గతేడాది మంచి ఫలితాలు వచ్చాయని, ఇది తొలిమెట్టు మాత్రమేనని, వంద శాతం ఫలితాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. ఇన్నోవేటివ్ కార్యక్రమాల

5లో


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని





అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల
వ్యాప్తంగా జిల్లాలు, మండలాల
వారీగా పనిచేసే విలేకరులు
కావలెను.

9948222240

# రక్తదానం ద్వారా జీవితాలను రక్షిద్దాం

## చిరంజీవి 71వ జన్మదిన వేడుకల్లో ఉచిత రక్తదాన శిబిరం



కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 22 (వన్‌నేషన్): పద్మవిభూషణ్, డాక్టర్ కొణిదెల శివశంకర వరప్రసాద్, మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదినం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఒక అందమైన సేవా కార్యక్రమం జరిగింది. కెపిహెచ్బి 3వ ఫేజ్‌లోని రామ్యా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరం ఈ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, ప్రాణాలను రక్షించే పుణ్యకార్యంగా మార్చింది. సందీప్ ధన పాల్, అరవింద్ చెర్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం



కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రక్తదానం చేయడం అంటే ఒకరి జీవితంలో ఆశను వెలిగించడం అని అన్నారు. అలాగే, యువత స్వచ్ఛందంగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో గొప్ప విషయమని, అది సమాజానికి బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు. చిరంజీవి సేవా స్ఫూర్తితో నిర్వహించిన ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి అద్భుత స్పందన లభించింది. పలువురు యువకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, స్థానికులు ఎంతో ఉత్సాహంగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరి వెనుక ఒకే సందేశం కనిపించింది---"జీవితం విలువైనది... కాబట్టి అవసరమైన వారికి చేయూత తప్పనిసరి." ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందాడి శ్రీనివాస్ రావు, తూము శ్రవణ్ కుమార్, కూకట్‌పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, రాజేష్ రాయ్, పాతూరి గోపి, జున్ను సాయి శ్రీనివాస్, వాలా వాలా నాయుడు, రాంబాబు నాయుడు, ఉపేందర్ రెడ్డి, జి.ఎల్. ఎన్. రెడ్డి, తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కూకట్‌పల్లిలో జరిగిన ఈ చిరంజీవి 71వ జన్మదిన వేడుకల్లో భాగంగా జరిగిన ఈ ఉచిత రక్తదాన శిబిరం మనకు ఒక సందేశం ఇస్తోంది: రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు---అది ఇంకొకరి జీవితానికి మీరు చూపించే ప్రేమ, సహాయం. అవసరంలో ఉన్న వారి కోసం మనం ముందడుగు వెయ్యాలని.?

## అంజయ్య నగర్ లో నాణ్యత లేకుండా కట్టిన ఆరు అంతస్తుల భవనం కూలి

# ముగ్గురు దుర్మరణం, పలువురికి గాయాలు

### - తక్షణమే చనిపోయిన మరియు గాయాలపాలైన వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి - ఈ దుర్ఘటనకు కారణం అవినీతి అధికారులు, అవినీతి అధికార పార్టీ నాయకులే



శేరిలింగంపల్లి ప్రతినిధి ఆగస్టు 22 (వన్ నేషన్): ఇకనైనా ప్రభుత్వం,హైడ్రా , సీఎంసీ అధికారులు మేల్కొని అనుమతులు లేని అధిక అంతస్తులు, నాణ్యత లేని కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. శనివారం అంజయ్య నగర్ డివిజన్, అంజయ్య నగర్ కాలనీ లో 50 గజాలలో 6 అంతస్తుల భవనం నాణ్యత లేకుండా కట్టడం వలన భవనం కూలి పక్కన ఉన్న అపార్ట్మెంట్ పై పడిపోయి ఉమేష్ , మోహాబాత్ అనే ముగ్గురు మధ్యప్రదేశ్ కార్మికులు చనిపోయారని , పలువురు తీవ్ర గాయాలపాలయ్యారని తెలియగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను ఆదుకోవాలని, ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజయ్య నగర్ గచ్చిబౌలి , హై టెక్ సిటీ ప్రాంతాలకు దగ్గరలో ఉండటం వలన అద్దెలకు ఆశపడి 50 ,60 ,80 ,100 గజాలలో ,6,7,8,9 అంతస్తుల భవనాలు కడుతున్నారని, అడ్డుకుని చర్యలు తీసుకోవాల్సిన అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ రాజకీయ నాయకులు లంచాలకు అలవాటు పడి అడ్డుకోకపోగా అండగా ఉండి ఇలాంటి ఘటనలకు కారకులవుతున్నారని మండిపడ్డారు, ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయని, గతంలో కూడా చాలా సార్లు అంజయ్య నగర్, సిద్దిక్ నగర్ లలోని అక్రమ కట్టడాలపై కంప్లైంట్లు ఇవ్వడం జరిగిందని అయిన కానీ పట్టించుకునే పరిస్థితి లేదని, ఈ అక్రమ కట్టడాల వలన పార్కింగ్ కు ఇబ్బంది,.రోజు పొంగుతున్న డ్రైనేజ్, సరైన నాళాలు లేవు, కనీసం వాటర్ ట్యాంకర్ వెళ్ళే పరిస్థితి లేదు, అన్ని విధాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇకనైనా అధికారులు మేల్కొని నాణ్యత లేని, అక్రమ అధిక అంతస్తులు భవనాలపై సర్వే నిర్వహించే వాటిని కూల్చివేయాలని డిమాండ్ చేశారు,



చనిపోయిన వారికి, ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం గాయాలపాలైన వారికి ఆసుపత్రి ఖర్చులకు సహాయం అందించాలని ప్రభుత్వాన్ని, అధికారాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రవి నాయక్, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, నాయకులు మన్యం కొండ సాగర్, ధనరాజ్, సరోజ రెడ్డి, ఆమని, మల్లికార్జున్, మరియు స్థానిక కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కావేటి ఇంటర్నేషనల్ లా ఫర్మ్ ఏఐ ఆధారిత అంతర్జాతీయ న్యాయ సేవలు

### - కావేటి ఇంటర్నేషనల్ లా ఫర్మ్ ప్రిన్సిపల్ & ఫౌండర్ డా. శ్రీనివాస రావు కావేటి - 24న బంజారా హిల్స్ లో కార్యాలయం ప్రారంభం



హైదరాబాద్, ఆగస్టు 22 (వన్‌నేషన్): "భారత్‌ను అంతర్జాతీయ న్యాయ సమాజంతో బలమైన వారధిగా అనుసంధానం చేయడం మా లక్ష్యం అని ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాస్ అన్నారు. సరిహద్దులు దాటి న్యాయ వ్యవహారాల్లో మార్గదర్శకత్వం అవసరమైన వ్యక్తులు, వ్యాపార సంస్థలకు అంతర్జాతీయ న్యాయవాదులు, సొలిసిటర్లు, బ్యారిస్టర్లు, అడ్వకేట్ల సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నామన్నారు. మా ఏఐ కార్యక్రమం న్యాయ అవగాహనను పెంపొందించి, సమాచారానికి ప్రాప్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఉందని, అదే సమయంలో అత్యున్నత వృత్తిపరమైన న్యాయ ప్రమాణాలను కొనసాగిస్తామన్నారు. కావేటి ఇంటర్నేషనల్ లా ఫర్మ్ హైదరాబాద్‌లో తన నూతన కార్యాలయాన్ని ప్రారంభించనుందని వెల్లడించారు.బంజారా హిల్స్‌లోని ప్రెసిడెంట్ బంజారా హిల్స్, ఫ్లాట్ నంబర్ జి3, రోడ్ నంబర్ 2, ముగ్ద సిల్క్స్ పక్కన ఉన్న కార్యాలయం ఈనెల 24 న ఉదయం 11:30 గంటలకు తెలంగాణ ప్రభుత్వ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు.

### అంతర్జాతీయ న్యాయ సేవలకు కొత్త వేదిక

హైదరాబాద్ కార్యాలయాన్ని అంతర్జాతీయ న్యాయ సేవలు, సరిహద్దులు దాటి న్యాయ సలహాలు, ఏఐ ఆధారిత న్యాయ అవగాహన, వృత్తిపరమైన సహకారానికి కేంద్రంగా అభివృద్ధి చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లోని క్లయింట్లను వివిధ దేశాలకు చెందిన అనుభవజ్ఞులైన అంతర్జాతీయ న్యాయవాదులు, సొలిసిటర్లు, బ్యారిస్టర్లు, అటార్నీలు, అడ్వకేట్లతో అనుసంధానం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.

### ఏఐతో న్యాయ అవగాహన

హైదరాబాద్ కార్యాలయ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఆధునిక న్యాయ విధానాలతో బాధ్యతాయుతంగా అనుసంధానం చేయడం కీలక అంశంగా ఉంటుందని సంస్థ తెలిపింది. న్యాయ పరిశోధన, సమాచారాన్ని సులభంగా పొందడం, ప్రాథమిక న్యాయ అవగాహన కల్పించడం, క్లిష్టమైన న్యాయ అంశాలను అర్థం చేసుకోవడంలో ఏఐ, ఆధునిక లీగల్ టెక్నాలజీలను సహాయక సాధనాలుగా వినియోగించనున్నట్లు పేర్కొంది. వృత్తిపరమైన న్యాయ సలహాలు, న్యాయ ప్రాతినిధ్యం మాత్రం సంబంధిత చట్టాలు, వృత్తిపరమైన ప్రమాణాలకు అనుగుణంగా అర్హత కలిగిన న్యాయ నిపుణుల ద్వారానే అందించబడతాయని సంస్థ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ, బహుళ విభాగాల న్యాయ నిపుణుల నెట్‌వర్క్ మద్దతుగా ఉంది. ఇందులో కావేటి ఇంటర్నేషనల్ లా ఫర్మ్ ప్రిన్సిపల్ & ఫౌండర్ డా. శ్రీనివాస రావు కావేటి, కెనడాకు చెందిన అజ్మేరా లా ఇంటర్నేషనల్ ప్రిన్సిపల్ & ఫౌండర్ డా. ప్రశాంత్ అజ్మేరా, అమెరికాకు చెందిన ఎడ్వర్డ్ ఓసీ, రామ్‌సేయర్ అవుకు, పార్థ్ సింగ్, యూకేకు చెందిన అడ్వకేట్ అనుప్రియా చావ్లా, అలాగే భారత్‌కు చెందిన పలువురు హైకోర్టు న్యాయవాదులు, అంతర్జాతీయ న్యాయ సలహాదారులు ఉన్నారు.

### భారత్--అంతర్జాతీయ న్యాయ సమాజానికి వారధి

బంజారా హిల్స్‌లోని కొత్త కార్యాలయం కేవలం సాధారణ న్యాయ కార్యాలయంగా కాకుండా, న్యాయ అవగాహన, అంతర్జాతీయ సహకారం, సరిహద్దులు దాటి న్యాయ నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఒక వేదికగా పనిచేయాలని సంస్థ భావిస్తోంది. బహుళ దేశాలకు సంబంధించిన న్యాయ వ్యవహారాలు, అంతర్జాతీయ లావాదేవీలు, ఇమ్మిగ్రేషన్, పెట్టుబడులు, కార్పొరేట్ వ్యవహారాలు, వివాదాలపై న్యాయ మార్గదర్శకత్వం అవసరమైన వారికి అంతర్జాతీయ న్యాయ నెట్‌వర్క్ ద్వారా సహాయం అందించడమే లక్ష్యమని సంస్థ తెలిపింది.

# పవర్‌ఫుల్ తెలంగాణ కోసం పకడ్బందీ ప్రణాళికలు

(1వ పేజీ తరువాయి)



మరియు ప్రజలకు అందిస్తున్న కార్యక్రమాలపై రూపొందించిన బ్రోచర్లను విడుదల చేశారు. మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యానికి అనుగుణంగా విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు, వ్యవసాయం, సేవారంగం అభివృద్ధికి నిరంతర విద్యుత్ సరఫరా కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 18 వేల మెగావాట్లకు పైగా పెరిగినప్పటికీ ముందస్తు ప్రణాళికలు, బలమైన ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థల కారణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా థర్మల్, సోలార్, హైడల్, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ స్టోరేజ్ రంగాల్లో భారీ ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నవీన్ మిట్టల్, ఐఏఎస్ మాట్లాడుతూ, పవర్ ఎగ్జిబిషన్ నిర్వహణకు కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు. టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మాట్లాడుతూ, పవర్ ఎగ్జిబిషన్ నిర్వహణ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం ప్రజల్లో విద్యుత్ రంగంపై అవగాహన పెంపొందించడమేనని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఐటీఐ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులు, యువ ఇంజినీర్లు, సాంకేతిక రంగంలో ఆసక్తి ఉన్నవారికి విద్యుత్ వ్యవస్థ పనితీరు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలు, వినియోగదారుల సేవల గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశాన్ని ఈ ఎగ్జిబిషన్ కల్పిస్తుందని చెప్పారు. ఇళ్లలో, పరిశ్రమల్లో, వ్యవసాయ రంగంలో ప్రతిరోజూ వినియోగించే విద్యుత్ వెనుక ఉన్న సాంకేతిక వ్యవస్థ, ఉద్యోగుల కృషి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకునే చర్యలు, విద్యుత్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ ఎగ్జిబిషన్ ముఖ్య లక్ష్యమని తెలిపారు. విద్యుత్‌ను సురక్షితంగా వినియోగించడం, ప్రమాదాలను నివారించడం, వినియోగదారులకు అందుబాటులో ఉన్న డిజిటల్ సేవలు, సంస్థ చేపడుతున్న ఆధునికీకరణ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఈ ఎగ్జిబిషన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, విద్యుత్ సంస్థల డైరెక్టర్లు, ఇంజినీర్లు, ఉద్యోగులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడితో సొంత భూమి కలకు గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ భరోసా

**-రూ.2 లక్షల నుంచే ఫార్మ్ ల్యాండ్ ప్లాట్లు.. ప్రకృతి, పెట్టుబడి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు - 15 ఏళ్ల అనుభవంతో నాణ్యత, పారదర్శకత, కస్టమర్ సంతృప్తికి ప్రాధాన్యం: ఎం.డి. జె. చెన్నకేశవులు**



హైదరాబాద్, ఆగస్టు 22 (వన్‌నేషన్): సొంత భూమి ఉండాలనే ప్రతి సామాన్య కుటుంబం కలను సాకారం చేయాలనే లక్ష్యంతో గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అందుబాటు ధరల్లో ఫార్మ్ ల్యాండ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తోంది. తక్కువ పెట్టుబడితో భూమిని సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ, ప్రకృతి వాతావరణం, భవిష్యత్ అవసరాలు, పెట్టుబడి విలువను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టులను రూపొందిస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జె. చెన్నకేశవులు తెలిపారు.రియల్ ఎస్టేట్ రంగంలో 15 సంవత్సరాల అనుభవంతో నాణ్యత, పారదర్శకత, కస్టమర్ సంతృప్తికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రాజెక్టులనుఅభివృద్ధిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జనగామలోని మాధారం, నిడికొండ ప్రాంతాలతో పాటు నారాయణఖేడ్, షాద్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఫార్మ్ ల్యాండ్ ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## రూ.2 లక్షల నుంచే పెట్టుబడికి అవకాశం

మధ్యతరగతి, సామాన్య కుటుంబాలకు కూడా భూమి కొనుగోలు అందుబాటులో ఉండేలా ధరలను నిర్ణయించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఒక గుంట స్థలం రూ.2 లక్షల నుంచే, అలాగే 121 చదరపు గజాల ఫార్మ్ ల్యాండ్ రూ.3 లక్షలనుంచేఅందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.తక్కువ మొత్తంతో భూమిని సొంతం చేసుకుని, భవిష్యత్‌లో పిల్లల విద్య, కుటుంబ అవసరాలు, ఆర్థిక భద్రతకు ఉపయోగపడేలా పెట్టుబడిని రూపొందించుకోవచ్చని సంస్థ సూచిస్తోంది.

## ప్రకృతితో అనుబంధమే ప్రత్యేకత

గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఫార్మ్ ల్యాండ్ ప్రాజెక్టుల్లో ప్రకృతికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఇప్పటికే మామిడి, జామ తదితర పండ్ల చెట్లు ఉన్న భూములను ఎంపిక చేస్తూ, ఎర్ర నేలతో కూడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొంది.121 చదరపు గజాల స్థలంలోనూ మామిడి, జామ వంటి చెట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది. ప్రకృతిమధ్యలో భవిష్యత్‌లో ఫార్మ్ హౌస్ నిర్మించుకోవాలని వారికి కూడా ఈ ప్రాజెక్టులు అనుకూలంగా ఉంటాయని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

## ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి

కేవలం భూమి విక్రయానికే పరిమితం కాకుండా, ప్రాజెక్టుల్లో అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్ తదితర సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ తెలిపింది.ప్రాజెక్టుల అభివృద్ధిని సంబంధిత నిబంధనలు, అనుమతులు, వర్తించే డీటీసీపీ ప్రమాణాలకు అనుగుణంగా చేపడుతున్నామని వెల్లడించింది.

## ప్రధాన రహదారులకు అనుసంధానం

ప్రాంతాల ఎంపికలో రహదారి అనుసంధానానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ తెలిపింది. జనగామ ప్రాంతంలోని ప్రాజెక్టులు వరంగల్ హైవేకు సమీపంలో ఉండగా, నారాయణఖేడ్ ప్రాజెక్టులు నాందేడ్ హైవేకు, షాద్‌నగర్ ప్రాజెక్టులు బెంగళూరు హైవేకు సమీప ప్రాంతాల్లో ఉన్నట్లు సంస్థ పేర్కొంది.హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భవిష్యత్ అభివృద్ధి, రవాణా సౌకర్యాలు, ప్రధాన రహదారుల అనుసంధానాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రాజెక్టుల కోసం ప్రాంతాలను ఎంపిక చేస్తున్నట్లు తెలిపింది.

## ప్రత్యక్ష విక్రయాలు.. పారదర్శకతకు ప్రాధాన్యం

కస్టమర్లకు మరింత పారదర్శకత కల్పించేందుకు గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ద్వారా ప్రత్యక్ష విక్రయాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు తెలిపారు. ప్రాజెక్టుల నిర్వహణ విషయంలోనూ కస్టమర్లపై భారం తగ్గించే విధంగా ప్రారంభంగా మూడు సంవత్సరాల పాటు నిర్వహణ రుసుము తీసుకోకుండా, అనంతరం కనీస నిర్వహణ రుసుముతో నిర్వహణ చేపట్టనున్నట్లు వెల్లడించారు."సొంత భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదు.. కుటుంబ భవిష్యత్‌కు భరోసా. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన ఫార్మ్ ల్యాండ్‌ను సొంతం చేసుకునే అవకాశాన్ని మధ్యతరగతి, సామాన్య కుటుంబాలకు అందించడమే మా లక్ష్యం. పిల్లల భవిష్యత్, విద్య, కుటుంబ ఆర్థిక భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రతి కుటుంబం తమకు సాధ్యమైన పెట్టుబడితో భూమిని సొంతం చేసుకోవాలి" అని గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ జె. చెన్నకేశవులు తెలిపారు.సంప్రదించడానికి:జె. చెన్నకేశవులు మేనేజింగ్ డైరెక్టర్ గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్.

# బిర్లా టెక్స్టైల్స్ హోల్ సేల్ షోరూమ్ ప్రారంభించిన బిగ్ బాస్ ఫేమ్ రీతు చౌదరి

హైదరాబాద్, ఆగస్టు 22 (వన్‌నేషన్): బిర్లా టెక్స్టైల్స్ హోల్ సేల్ షోరూమ్ ప్రారంభించినబిగ్ బాస్ ఫేమ్ రీతు చౌదరి, సంస్థ చైర్మన్ రెహమాన్, మహమ్మద్ కలిసి ప్రారంభించారు. అనంతరం మహమ్మద్ మాట్లాడుతూ.... హైదరాబాదులో మూడో బ్రాంచ్





అని,మహిళలకు ఆకట్టుకునే విధంగా అన్ని డ్రెస్ మెటీరియల్స్ ఒకే చోట లభించేలా డ్రెస్ మెటీరియల్ కస్టమర్లకు అందించేందుకు తమంతు కృషి చేస్తున్నమని తెలిపారు. చిన్న వ్యాపారులకు ఎంతో ఉపయోగపడుతుందని వ్యాపారం చేస్తే వారికి లక్ష రూపాయల కొనుగోలు చేస్తే 10 గ్రాముల సిల్వర్ కాయిన్స్, 50,000 కొనుగోలు చేస్తే5 గ్రాముల సిల్వర్ కాయిన్స్ ను అందజేయనున్నట్టు వారు తెలిపారు

# స్వయంకృషితో మెట్టు మెట్టు ఎదిగి మెగాస్టార్‌గా నిలిచిన చిరంజీవి ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

## బండి రమేష్



కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 22 (వన్‌నేషన్): చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి రమ్య గ్రౌండ్‌లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు మెగా బ్లడ్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ.. మహామహులైన ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి దిగ్గజాలు సినీ రంగాన్ని ఏలుతున్న సమయంలో చిరంజీవి తన స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ, తన ప్రత్యేకమైన నటనతో తెలుగు సినీ పరిశ్రమలో కొత్త ఒరవడిని సృష్టించారని అన్నారు.చిరంజీవి ని కేవలం ఒక నటుడిగా మాత్రమే చూడకూడదని, ఆయన చేసిన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా అనేకమందికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడిన ఘనత చిరంజీవి కి దక్కుతుందని తెలిపారు. ఎటువంటి సినీ నేపథ్యం లేకుండా తన ప్రతిభ, కృషి, పట్టుదలతో అగ్ర నటుడిగా ఎదిగి మెగాస్టార్‌గా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్న చిరంజీవి జీవిత ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని బండి రమేష్ పేర్కొన్నారు. ఆయన సినీ రంగంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా కూడా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమాన సంఘాలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గంధం రాజు, రంగమోహన్, సాయిబాబా చౌదరి, అరవింద్ రెడ్డి, తూము మనోజ్, ఎల్. రాజా, నళిని కాంత్, శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాస్, మస్తాన్ రెడ్డి, శివ చౌదరి, హరి ప్రసాద్ నాయుడు, గోపాల్ చౌదరి, కామినేని వాసు, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.

# "ఉచిత శిబిరాలతో పేదలకు వైద్యం "



నందవరం ఆగస్టు 22 ఎం బాలకృష్ణ (వన్ నేషన్): ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ఉచిత వైద్యం అందజేయడమే లక్ష్యమని రేఖా నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఆర్థోపెటిక్ డాక్టర్ కార్తీక్ అన్నారు. కర్నూలు జిల్లా నందవరం మండలం పూల చింత గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు గ్రామ ప్రజలకు ఆర్థోపెటిక్ డాక్టర్ కార్తీక్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆర్థోపెటిక్ డాక్టర్ కార్తీక్ మట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో ఎక్కువ మంది పేద ప్రజలు చికిత్స వైద్యం పొందాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 350 మందికిపై గా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరంలో రోగులకు ఈసీజీ, బీపీ, రక్త పరీక్షలు చేసినట్లు డాక్టర్ కార్తీక్ తెలిపారు.ఈ హాస్పిటల్ మేనేజర్ యుగంధర్ భాష,పాఠశాల ఉపాధ్యాయులు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

## - ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బినగర్ ప్రతినిధి, ఆగస్టు 22 (వన్ నేషన్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి,దివ్యాంగులకు న్యాయం చేయాలని -- ఎన్.పి.డి.ఓ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు సంబంధించి ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో పలువురు వికలాంగులచే సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలు అంశాలు ప్రస్తావనకు రావడం జరిగింది.ఎన్నికల హామీలు అమలు చేయాలి,వికలాంగులకు న్యాయం చేయాలని సుధీర్ రెడ్డి అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

# వారాహి సిల్క్స్ షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్




ఎల్బినగర్ ప్రతినిధి, ఆగస్టు 22 (వన్ నేషన్): వనస్థలిపురం పనామా చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి సిల్క్స్ షోరూం ప్రారంభోత్సవానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్.రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సీనియర్ నేత ముద్దగోని రామ్మోహన్ గౌడ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

# ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

**- శ్రీమతి రూపా రెడ్డి హత్య ఘటనపై వేగవంతమైన దర్యాప్తు జరిపి సత్వర న్యాయం చేయాలి - పాఠశాలల్లో భద్రతా వ్యవస్థ, విద్యార్థులకు కౌన్సెలింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి - తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ డిమాండ్**




హైదరాబాద్, ఆగస్టు 22 (వన్‌నేషన్): ఉపాధ్యాయుల భద్రత, పాఠశాలల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. శ్రీమతి రూపా రెడ్డి దారుణ హత్య ఘటన నేపథ్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల యాజమాన్యాలకు భద్రత కల్పించేలా సమగ్ర విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని సంఘం పేర్కొంది. పాఠశాలలు, తల్లిదండ్రుల మధ్య ఏవైనా విభేదాలు తలెత్తితే చర్చలు, కౌన్సెలింగ్, చట్టబద్ధమైన ఫిర్యాదు పరిష్కార వ్యవస్థల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని టి ఆర్ ఎస్ ఎం ఎ సూచించింది. అయితే ఉపాధ్యాయులను బెదిరించడం, అవమానించడం, విధులకు ఆటంకం కలిగించడం లేదా హింసకు పాల్పడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేసింది. ఉపాధ్యాయులకు చట్టపరమైన రక్షణ అవసరంఉపాధ్యాయులకు చట్టపరమైన రక్షణ కల్పించడంతో పాటు సమస్యలను ముందుగానే గుర్తించి నివారించే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సంఘం అభిప్రాయపడింది. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయుల సంఖ్య అధికంగా ఉన్నందున వారి భద్రత, గౌరవానికి ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలని కోరింది. విద్యార్థులకు కౌన్సెలింగ్ తప్పనిసరికౌమార దశలో ఉన్న విద్యార్థుల కోసం పాఠశాలల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని టిఆర్‌ఎస్ ఎంఏ సూచించింది. భావోద్వేగ ఆరోగ్యం, కోప నియంత్రణ, సంఘర్షణల పరిష్కారం, జీవన నైపుణ్యాలు, విలువలతో కూడిన విద్య, బాధ్యతాయుత ప్రవర్తన వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరింది. సంఘటన జరిగిన తర్వాత శిక్షించడం మాత్రమే కాకుండా.. సమస్యలను ముందుగానే గుర్తించడం, విద్యార్థులకు కౌన్సెలింగ్ అందించడం, తల్లిదండ్రులను భాగస్వాములను చేయడం, అవసరమైన ప్రవర్తనా సహాయాన్ని అందించడం ద్వారా పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పాలని పేర్కొంది. ప్రభుత్వానికి టిఆర్‌ఎస్ ఏం కీలక విజ్ఞప్తులు. ఉపాధ్యాయులు, పాఠశాలల భద్రతకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి, పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు, డీజీపీ, జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని టిఆర్‌ఎస్ ఎం నిర్ణయించింది. సంఘం ప్రధానంగా పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచింది. శ్రీమతి రూపా రెడ్డి హత్య కేసులో నిర్ణీత కాలపరిమితిలో దర్యాప్తు పూర్తి చేసి, సత్వర న్యాయం కోసం అవసరమైతే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని కోరింది. తెలంగాణలో సమగ్ర 'ఉపాధ్యాయులు--పాఠశాలల రక్షణ చట్టం' తీసుకురావాలని, పోలీస్ శాఖ, విద్యాశాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పాఠశాలల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. విద్యాసంస్థల్లో హింస, బెదిరింపులు, అనధికారిక ప్రవేశం, విధ్వంసం లేదా విద్యా కార్యక్రమాలకు ఆటంకం కలిగించే వారిపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరింది. అలాగే తీవ్రమైన, పునరావృత క్రమశిక్షణా రాహిత్యం లేదా హింసాత్మక ప్రవర్తనతో పాఠశాల భద్రతకు ముప్పుగా మారే విద్యార్థుల విషయంలో తగిన విధివిధానాలను పాటిస్తూ టి సి జారీ చేసే అధికారం పాఠశాల యాజమాన్యాలకు కల్పించాలని విజ్ఞప్తి చేసింది.

### తల్లిదండ్రుల బాధ్యతను స్పష్టం చేయాలి

విద్యార్థుల ప్రవర్తన, క్రమశిక్షణ విషయంలో తల్లిదండ్రుల బాధ్యతను స్పష్టంగా నిర్దేశించే మార్గదర్శకాలను రూపొందించాలని టిఆర్‌ఎస్ ఎం ఏ కోరింది. విద్యార్థుల కోసం సమగ్ర కౌన్సెలింగ్, భావోద్వేగ ఆరోగ్యం, జీవన నైపుణ్యాలు, ప్రవర్తనా సహాయక కార్యక్రమాలను అమలు చేయాలని సూచించింది. ఉపాధ్యాయులను రక్షిద్దాం.. విద్యను రక్షిద్దాం""ఉపాధ్యాయులపై దాడి అంటే విద్యా వ్యవస్థపై దాడి. ఉపాధ్యాయులు భయం లేకుండా బోధించాలి.. విద్యార్థులు సురక్షితంగా విద్యను అభ్యసించాలి.. పాఠశాలలు ఎలాంటి బెదిరింపులు, జోక్యం లేకుండా ప్రశాంతంగా పనిచేయాలి" అని టిఆర్‌ఎస్ఏ ఎ పేర్కొంది. శ్రీమతి రూపా రెడ్డి హత్య ఘటన తెలంగాణలో ఉపాధ్యాయులు, పాఠశాలల భద్రతను మరింత బలోపేతం చేసే కీలక మలుపుగా మారాలని సంఘం ఆకాంక్షించింది. ఉపాధ్యాయుల గౌరవం, భద్రత, రక్షణ కోసం ప్రభుత్వం, తల్లిదండ్రులు, విద్యార్థులు, సమాజంలోని అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని టిఆర్‌ఎస్ ఎంఏరాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి పి. రాఘవేంద్ర రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న

# మాజీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి,మొద్దు లచ్చి రెడ్డి



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 22(వన్ నేషన్): వనస్థలిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారహి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న హయత్‌నగర్ మరియు బి.ఎన్.రెడ్డి డివిజన్ల మాజీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, మొద్దు లచ్చి రెడ్డి. ఈ సందర్భంగా వారహి షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ మరియు నాయకులు ఇట్టబోయిన నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# పాలకులను నిలదీసే పత్రికా స్వేచ్ఛను స్వాగతిస్తాం



**- హైదరాబాద్‌లో లాంఛనంగా 'ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్' ప్రారంభం - జర్నలిజం కేవలం వ్యాపారం కాదు.. అదొక సామాజిక బాధ్యత - ఖర్గే సభ తర్వాత జరిగిన శుద్ధీకరణ గురించి ప్రశ్నించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

హైదరాబాద్, ఆగస్టు 22 (వన్‌నేషన్): ప్రజాస్వామ్య మనుగడకు పాలకులను ప్రశ్నించే పత్రికా స్వేచ్ఛ అత్యంత కీలకమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. విమర్శలను స్వీకరించే ధైర్యం ప్రభుత్వాలకు ఉండాలని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఎనిమిది ప్రెస్ క్లబ్‌ల ప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్ లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ద హిందూ పత్రిక మాజీ ఎడిటర్ ఎన్. రామ్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి, ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ సంగీత బారోచ్, కరవన్ పత్రిక ఎడిటర్ అనంతనాథ్, ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్ నుంచి గౌతమ్ లహరి, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ విజయ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భారతీయ జర్నలిజం వారసత్వాన్ని, ప్రస్తుత సవాళ్లను ఆయన సోదాహరణంగా వివరించారు.

మూక్ నాయక్, బహిష్కృత భారత్ వంటి పత్రికలను బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించి అణగారిన వర్గాలకు గొంతుకనిచ్చారని అన్నారు. కేసరి, మరాఠా పత్రికల ద్వారా లోకమాన్య బాలగంగాధర్ తిలక్ వలస పాలకులను సవాలు చేశారని అన్నారు. దాదాభాయ్ నౌరోజీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ లాంటి వారంతా పత్రికలను సామాజిక, రాజకీయ సంస్కరణలకు ఆయుధాలుగా మలిచారని ఆయన కొనియాడారు. ఆ కాలంలో అమృత బజార్ పత్రిక, ది హిందూ వంటివి ప్రజల గొంతుకలుగా నిలిచాయని చెప్పారు.

### డిజిటల్ యుగంలో 'విశ్వసనీయతే' ఆయుధం

సోషల్ మీడియా భావప్రకటనా స్వేచ్ఛను విస్తృతం చేసినప్పటికీ, స్వేచ్ఛ అంటే బాధ్యతారాహిత్యం కాదని ఆయన హితవు పలికారు. "నా పిడికిలిని ఊపే హక్కు, అది నీ ముక్కు వద్దకు చేరే వరకు మాత్రమే" అన్న సామెతను గుర్తు చేస్తూ... ఒకరి ప్రతిష్టను దెబ్బతీసే లైసెన్స్‌గా భావప్రకటనా స్వేచ్ఛ మారకూడదన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్ క్లోనింగ్ వంటి సాంకేతికతలతో పుకార్లు దేశమంతా వ్యాపిస్తున్న ఈ కాలంలో... జర్నలిస్టులకు అసలైన ఆస్తి 'విశ్వసనీయత' మాత్రమేనని ఉద్ఘాటించారు.

### జిల్లా రిపోర్టర్ల రక్షణే ముఖ్యం

కొత్తగా ఏర్పాటైన 'ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్' కేవలం



ఒక సంస్థగా మిగిలిపోకుండా, జర్నలిస్టుల భద్రతను, వృత్తిపరమైన ప్రమాణాలను కాపాడే బలమైన వ్యవస్థగా ఎదగాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. గ్రామీణ స్థాయిలో, జిల్లాల్లో పనిచేసే రిపోర్టర్ల సంక్షేమంపై ఫెడరేషన్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో టీచర్ లేకపోయినా, ఆసుపత్రిలో డాక్టర్ లేకపోయినా, పౌరులు ఇబ్బందుల్లో ఉన్నా ప్రభుత్వానికి ముందుగా తెలిసేది జిల్లా రిపోర్టర్ల ద్వారానే అని, వారే ప్రభుత్వానికి 'అత్యుత్తమ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ (ఙఖతీశ్రీఎ ఔఖతీఅఱఅస్త్ర ూఎర్‌వఎ)' అని ఆయన కొనియాడారు.

### తెలంగాణ గడ్డపై స్వేచ్ఛకు పెద్దపీట

మనసులోని మాటను నిర్భయంగా వ్యక్తపరిచే స్వేచ్ఛ తెలంగాణ గడ్డ స్వభావంలోనే ఉందని, తమ ప్రభుత్వం ఆ సంప్రదాయాన్ని పూర్తిగా గౌరవిస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. నెహ్రూ చెప్పినట్లుగానే "మమ్మల్ని కూడా విడిచిపెట్టవద్దు.. స్వేచ్ఛగా మాట్లాడండి, స్వేచ్ఛగా ప్రశ్నించండి. ఆ విమర్శలను వినే ధైర్యం అధికారంలో ఉన్న మాకు ఉంది" అని ఆయన జర్నలిస్టులకు భరోసా ఇచ్చారని అన్నారు. ఈ కాలంలో సమాచార కొరత లేదు.. నమ్మకం కొరత ఉంది. అందరూ ప్రచురించగలిగే పరిస్థితుల్లో జర్నలిస్టు వద్ద అత్యంత విలువైన ఆస్తి ప్రింటింగ్ ప్రెస్ కాదు.. విశ్వసనీయత అని భట్టి విక్రమార్క అన్నారు. కొత్తగా ఏర్పడిన ఫెడరేషన్ కేవలం మరో సంస్థగా కాకుండా ఒక బలమైన సంస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. "అధికారంలో ఉన్నవారిని వదలకండి.. అదే సమయంలో మీ వృత్తి ప్రమాణాలను కూడా వదలకండి. మమ్మల్ని జవాబుదారీగా ఉంచండి. మిమ్మల్ని మీరు మీ ప్రమాణాలకు జవాబుదారీగా ఉంచుకోండి. ఈ రెండింటి ప్రయోజనం చివరికి పౌరుడికే దక్కాలి" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ విజయవంతంగా ముందుకు సాగాలని, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతకు, సంక్షేమానికి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ స్థలాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని బట్టి విక్రమార్క ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ది హిందూ పత్రిక మాజీ ఎడిటర్ రామ్ మాట్లాడుతూ దేశంలోని ప్రెస్ క్లబ్ లు సమిష్టిగా ఫెడరేషన్ గా ఆవిర్భవించడం జర్నలిస్టులుతమ గలాన్ని బలంగా వినిపించేందుకు ఒక వేదిక ఏర్పడిందన్నారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగాయని రామ్ ఆందోళన చేశారు. జర్నలిస్టుల పక్షాన న్యాయ పోరాటం చేయడానికి కపిల్ శివలి ఉచితంగా న్యాయ సాయం చేయడానికి ముందుకు వచ్చారని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఎనిమిది ప్రెస్ క్లబ్బు ఈ ఫెడరేషన్ లో భాగస్వామి కాగా చెన్నై, బెంగళూరు, తిరువనంతపురం క్లబ్బు ఫెడరేషన్ లో చేరుతున్నాయి. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విజేతలకు జ్ఞాపక నగదు బహుమతి, జ్ఞాపిక లతో సహా పురస్కారాలను ముఖ్య అతిథులు అందజేశారు. ఢిల్లీ, కోల్కత్తా, త్రిపుర, మధ్యప్రదేశ్, ముంబై, అహ్మదాబాద్, చెన్నై, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ప్రతినిధులు సహా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరిప్రసాద్, వర్ధెల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఉమాదేవి, ముత్యాల సత్తిబాబు, అమిత్ బట్టు, రచన ముదుంబై, వనం నాగరాజు,మర్యాద రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# కోకాపేట్‌లో మలబార్ గోల్డ్ & డైమండ్స్ గ్రాండ్ ఎక్స్‌క్లూజివ్ డైమండ్ షో

**ఆగస్టు 22 నుంచి 30 వరకు ప్రత్యేక ప్రదర్శన..**
**కొత్త ప్రీమియం డైమండ్ కలెక్షన్ ఆవిష్కరణ**



కోకాపేట ఆగస్టు 22( వన్ నేషన్ ప్రతినిధి): వజ్రాభరణాల ప్రియులకు మలబార్ గోల్డ్ & డైమండ్స్ ప్రత్యేక కానుకను అందిస్తోంది. కోకాపేటలోని మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూమ్‌లో ఆగస్టు 22 నుంచి 30 వరకు గ్రాండ్ ఎక్స్‌క్లూజివ్ డైమండ్ షో నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా అత్యంత ఆకర్షణీయమైన ప్రీమియం డైమండ్ కలెక్షన్‌తో పాటు, తాజాగా రూపొందించిన ప్రత్యేక డైమండ్జ్యువెలరీకలెక్షన్‌నువినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ప్రత్యేక ప్రదర్శనలో ఆధునిక డిజైన్లు, అత్యున్నత నైపుణ్యంతో రూపొందించిన ఆభరణాలు, ప్రత్యేకమైన ప్రీమియం డైమండ్ కలెక్షన్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రతి డిజైన్‌లో ప్రత్యేకతను, ప్రతి వజ్రంలో మెరుపును ప్రతిబింబించేలా కొత్త కలెక్షన్‌ను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. వివాహాలు, నిశ్చితార్థాలు, పుట్టినరోజులు,



వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాలతో పాటు వ్యక్తిగత అభిరుచికి అనుగుణంగా ఎంపిక చేసుకునేలా వివిధ డిజైన్లలో డైమండ్ ఆభరణాలను అందుబాటులో ఉంచారు. కొత్తగా లాంచ్ చేసిన ప్రీమియం కలెక్షన్‌ను తొలిసారిగా వీక్షించి, తమకు నచ్చిన ఆభరణాన్ని ఎంపిక చేసుకునే అవకాశం ఈ షో ద్వారా లభించనుంది. కస్టమర్ల విశ్వాసమే తమకు అతిపెద్ద బలమని పేర్కొంటున్న మలబార్ గోల్డ్ & డైమండ్స్, వారి కోసం ఈ ప్రత్యేక డైమండ్ షోను నిర్వహిస్తున్నట్లు తెలిపింది. వజ్రాల వైభవాన్ని మరింత దగ్గరగా ఆస్వాదించేందుకు నగరంలోని డైమండ్ ప్రియులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

ఆగస్టు 22 నుంచి 30 వరకు మాత్రమే జరిగే ఈ గ్రాండ్ డైమండ్ షోకు కోకాపేట్ మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూమ్ వేదిక కానుంది. తమ కలల వజ్రాన్ని ప్రత్యేక క్షణాల కోసం ఎంపిక చేసుకునేందుకు కస్టమర్లకు ఇది మంచి అవకాశంగా నిలవనుంది.

# మహ్మద్ ఇష్తియాక్ గుల్షానికి అత్యున్నత పురస్కారం

**-డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఇగ్నైటెడ్ మైండ్ చైర్‌పర్సన్స్ అవార్డుతో**
**మహ్మద్ ఇష్తియాక్ గుల్షానికి సత్కారం**




హైదరాబాద్, ఆగస్టు 22 (వన్‌నేషన్): హైదరాబాద్‌లోని మైదాన్ ఎక్స్‌పో సెంటర్‌లో జరిగిన భారత్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026లో సరూర్ నగర్ లయోలా హైస్కూల్ చైర్మన్, ప్రముఖ విద్యావేత్త మహ్మద్ ఇష్తియాక్ గుల్షానికి ప్రతిష్ఠాత్మకమైన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఇగ్నైటెడ్ మైండ్ చైర్‌పర్సన్స్ అవార్డుతో సత్కరించారు. డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఇగ్నైటెడ్ మైండ్ అవార్డులలో భాగంగా ప్రదానం చేసిన ఈ పురస్కారం, యువ అభ్యాసకులను తీర్చిదిద్దడంలో, వారికి జీవితానికి అవసరమైన నైపుణ్యాలను అందించడంలో ఆయన చేసిన అంకితభావంతో కూడిన కృషిని, వినూత్న విధానాన్ని గుర్తించి అవార్డును ప్రదానం చేశారు. విద్యారంగానికి చెందిన విద్యావేత్తలు, పాఠశాల నాయకులు, ఇతర భాగస్వాములను ఒకచోట చేర్చే ఈ భారత్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026ను ఈకే ఉపదేశ్ మీడియా, టైమ్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గుర్తింపునకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ గౌరవాన్ని లయోలా ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అంకితం చేశానన్నారు. వినూత్నమైన, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడానికి, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి దోహదపడటానికి ఈ పురస్కారం తనను మరింతగా ప్రేరేపిస్తుందని ఆయన అన్నారు. ఈ పురస్కార ప్రదానోత్సవం 2026 ఆగస్టు 21, 22 తేదీలలో హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన పుర:ప్రముఖుల పెద్ద ఎత్తున హాజరై పాల్గొన్నారు.

# నేనీ సీటులో ఉండగా.. అవినీతి జరగదు

(1వ పేజీ తరువాయి)

నిర్వహణలో ఇష్టానుసారంగా చేశారని, కోర్టులు తప్పుబట్టినా లెక్క చేయలేదన్నారు. ఈ వ్యవహారంలో జగన్ పీఏ వందల కోట్ల రూపాయలు సంపాదించారని, దానికి సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఇవన్నీ బయటకు వస్తాయనే, ఏడాది తరువాత మెగా డీఎస్సీపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. తప్పు చేసినవాళ్లు ఎప్పటికీ తప్పించుకోలేరని సీఎం హెచ్చరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

### ప్రజలు నిజాయితీగా ఉండాలి..

"నేను రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాను. కానీ, ఎన్నికలు వచ్చేసరికి డబ్బులు ఇచ్చిన వాళ్లకు ఓట్లేయాలని కొందరు భావిస్తారు. ఈ ఆలోచన మారాలి. ప్రజలు నీతి, నిజాయితీతో ఉంటే రాజకీయాలు చేసే వ్యక్తులు తప్పులు చేయకుండా ఉంటారు. అందుకే ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంది. అప్పుడే ఏపీ స్వర్ణాంధ్ర అవుతుంది. అదే సమయంలో రాష్ట్రంలో అరాచకాలు పోవాలి. గొడ్డలి పార్టీ ఐదేళ్లు విధ్వంసాన్ని నమ్ముకుని నేరాలు, ఘోరాలు చేసింది. ఇప్పుడూ వాటినే నమ్ముకోవడం ప్రమాదకరం. వైసీపీ ఐదేళ్ల పాలనలో నకిలీ మద్యం వల్ల 30 వేల మంది చనిపోయారు. లక్షల మంది అనారోగ్యం పాలయ్యారన్నారు. నకిలీ మద్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చి భూములను 22ఏ కింద పెట్టి నాడు కబ్జా చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు నాకు రెండేళ్లు పట్టింది. ఇప్పటికీ సగం పూర్తికావాల్సి ఉంది. హిందూ దేవాలయాలను, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా నాడు వ్యవహరించారు. దేవాలయాల జోలికి వస్తే ఖబడ్దార్."

### అదే మాకు పెద్ద కిక్కు..

"హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం. రాజకీయాల్లో చేసిన పనికి కృతజ్ఞతను కోరుకుంటాం. కృతజ్ఞత, అభిమానాన్ని కనబరిస్తే అదే అతి పెద్ద కిక్. ఇన్ని చేసిన నేను వచ్చినప్పుడు మీరు (ప్రజలను ఉద్దేశించి) రాకపోతే నీరుగారిపోతాను. ఈరోజు మీరు పలికిన స్వాగతం, జేజేలు నాలో మరింత నమ్మకం, విశ్వాసాన్ని పెంచాయి. ఇటీవల ప్రారంభమైన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం భోగాపురానికే పరిమితం కాదు. అది ఉత్తరాంధ్ర ఆశలు, కలలకు రెక్కలు. ఇక్కడ పిల్లలు మాట్లాడుతూ, డేటా సెంటర్స్, క్వాంటం కంప్యూటింగ్ గురించి చెప్పడం ఆనందంగా ఉంది. నాకు తెలియని అనేక విషయాలను పిల్లలు చెప్పడం గొప్పగా ఉంది.

# ఘనంగా బుగ్గారపు శరత్ చంద్ర జన్మదిన వేడుకలు



కొత్తపేట; ఆగస్టు, 22 (వన్ నేషన్) : ఆత్మీయ సోదరులు శ్రీ బోగ్గారపు శరత్ చంద్ర మరియు శ్రీ కేతావత్ రమేష్ నాయక్( సాహెబ్ నగర్ డివిజన్ అధ్యక్షులు) గార్ల జన్మదిన సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ శ్రీ మధుయాష్కీ గౌడ్ వారిని శాలువాలతో సన్మానించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా జీవితంలో మరింతగా ప్రజలకు సేవలందిస్తూ, ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఉన్నత స్థానాలకు ఎదిగి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఆనందంగా జరుపుకుంటూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండిన జీవితాన్ని గడపాలని శ్రీ మధుయాష్కీ గౌడ్ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# లెక్చరర్స్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా అధ్యక్షులు భీమిడి వెంకట్ ఎన్నిక



హయత్ నగర్/వన్ నేషన్: లెక్చరర్స్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన అధ్యక్షులు భీమిడి వెంకట్ రెడ్డి గారికి కి వారి పాలకవర్గానికి దేవి రెడ్డి అఖిల్ రెడ్డి , కీసర శ్రీకాంత్ రెడ్డి, కాలనీ యూత్ సభ్యులు ఘనంగా సన్మానం చేసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేశంలోనే నంబర్ వన్‌గా రాష్ట్ర విద్యావ్యవస్థ

(1వ పేజీ తరువాయి)

ద్వారా విద్యార్థుల కు ఒత్తిడి లేని, మెలుకువలతో కూడిన బోధన అందించాలని నిర్దేశించారు. ఇటీవల విశాఖలో ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్ చేయి చేసుకోవడంతో చిన్నారి మృతిచెందిన ఘటన తనను కలచివేసిందని, పిల్లలను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. చిన్నారుల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మహిళలను గౌరవించటంపై విద్యార్థులకు బోధించాలని, విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించాలని సూచించారు.

### ఏడాదిలో మరో 3 వేల టీచర్ పోస్టుల భర్తీ

'విద్యాశాఖ మంత్రిగా నేను బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలోని పది వేల స్కూళ్లలో వన్ క్లాస్-వన్ టీచర్ విధానాన్ని తెచ్చాం. ఈ ఏడాది మరో 3 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తాం. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సింగపూర్, ఫిన్‌లాండ్ దేశాలకు పంపి అక్కడి బోధనా పద్ధతులను ఇక్కడ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం' అని మంత్రి అన్నారు. సమావేశంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన లోకేశ్.. ఉపన్యాసాలకు భిన్నంగా విద్యార్థులకు కే మైక్ ఇచ్చి, వారి ఆలోచనలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. విద్యార్థులు వేసిన సరదా ప్రశ్నలకు మంత్రి అంతే కుషీగా సమాధానం ఇచ్చారు. అక్కడ జరుగుతున్న కెమిస్ట్రీ రివ్యూను శ్రద్ధగా విన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడారు.

# విద్యుత్ మీటర్లు గిరగిరా...

**- ఎల్‌నినో ప్రభావంతో కొనసాగుతున్న ఎండలు - ఇళ్లలో పెరుగుతున్న విద్యుత్ వినియోగం -**
**వేసవి కాలాన్ని తలపిస్తున్న బిల్లులు - జిల్లాలో 66.4 శాతం వర్షపాతం లోటు**



చిత్తూరు, ఆగస్టు, 22 (వన్ నేషన్): సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతుంది. జూన్ నుంచి నైరుతి రుతుపవనాల ప్రవేశంతో వర్షాలు ప్రారంభమై వాతావరణం చల్లబడుతుంది. దీంతో జూలై, ఆగస్టు నెలల్లో ఇళ్లలో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వినియోగం కొంత తగ్గుతుంది. విద్యుత్ డిమాండ్ కూడా సాధారణంగా క్రమంగా దిగివస్తుంది. ఈసారి మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. ఎల్‌నినో కారణంగా వర్షాలు ముఖం చాటేయడంతో వేసవి తాపం కొనసాగుతుండగా.. దానికి తోడు ఉక్కపోత ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఫలితంగా ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు నిరంతరంగా తిరుగుతుండటంతో విద్యుత్ వినియోగం అధిక స్థాయిలో కొనసాగుతోంది. ఈ ఏడాది ఎల్‌నినో కారణంగా నైరుతి రుతుపవనాల ప్రభావం జిల్లాపై పెద్దగా కనిపించలేదు. జూన్ 1 నుంచి ఇప్పటివరకూ 273.9 మి.మీ. వర్షపాతం నమోదు కావల్సిఉంది. కానీ కేవలం 91.9 మి.మీ. మాత్రమే నమోదైంది. సాధారణం కంటే ఏకంగా 66.4 శాతం వర్షపాతం లోటు ఉంది. రాష్ట్రంలోనే చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో వర్షపాతం లోటు తీవ్రంగా ఉంది. వర్షాలు కురవాల్సిన సమయంలోనూ ఎండలు కొనసాగుతుండటంతో పగటి ఉష్ణోగ్రతలతో పాటు రాత్రిపూట ఉక్కపోత కూడా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. దీంతో ఏసీలు, కూలర్లపై ఆధారపడుతున్నారు.